www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 24 జనవరి 2025

సంప్రదాయాలను కాపాడుకోవాలి

సంప్రదాయ దుస్తుల్లో ఉన్న విద్యార్థులు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

సమాజంలో రోజురోజుకు అంతరించిపోతున్న మన హిందూ సంప్రదాయాలను మనమే కాపాడుకోవాలని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బాలాజీ అన్నారు. గురువారం మండలంలోని ప్యారంపల్లి ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండగను నిర్వహించి, విద్యార్థులకు సంప్రదాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. కట్టు, బొట్టు, నడవడికలకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రపంచంలోనే మన హిందూ సాంప్రదాయం గొప్పదని, మన పూర్వీకుల పద్ధతులను మనం పాటించినప్పుడు మన విలువలను కాపాడుకోగలుగుతామన్నారు. కార్యక్రమంలో చైర్మన్ అనిల్, వైస్ చైర్మన్ లక్ష్మీ జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

ప్రజాశక్తి-రాయచోటి

ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్లు ఇచ్చే రుణాల మంజూరులో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని వీసి హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ కార్పొరేషన్ మైనారిటీ కార్పొరేషన్, బ్యాంకర్లతో ప్రత్యేక జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ఎల్‌డిఎం ఆంజనేయులు సమావేశాన్ని ప్రారంభిస్తూ ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 2024 - 25 సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాలను జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 690 యూనిట్లకు గాను 11 కోట్ల 97 లక్షల రుణాలను బ్యాంకుల ద్వారా అందిస్తున్నట్లుగా తెలిపారు. రవాణా శాఖకు సంబంధించి 50 శాతం సబ్సిడీ, పశుసంవర్ధక శాఖకు సంబంధించి 40 శాతం సబ్సిడీ ఐ ఎస్ బి శాఖకు సంబంధించి 60 శాతం సబ్సిడీ, వ్యవసాయ శాఖకు సంబంధించి 50 శాతం సబ్సిడీ ఇస్తూ బ్యాంకుల రుణాలు అందజేస్తాయని తెలిపారు. ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్ లో ఈ డి బ్రహ్మయ్య మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ఈ రుణాలను పొందేందుకు లబ్ధిదారులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లకు ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలు త్వరగా పూర్తి చేయాలని, ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్లు నిబద్ధతతో పనిచేసి లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎల్‌డిఎం ఆంజనేయులు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి (ఎఫ్‌ఎసి), మైనారిటీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

క్షేత్రస్థాయిలో అర్జీలను పరిశీలించిన కలెక్టర్

చిన్నమండెం : రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కార నిమిత్తం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన కొన్ని అర్జీలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా బుధవారం ఉదయం చిన్నమండెం మండలాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్, రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారాల గురించి మండల తహశీల్దార్‌కు తగు సూచనలు చేశారు.

అక్రమ కట్టడాలను సమర్థించడం సరికాదు

రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి- రాయచోటి

అక్రమ కట్టడాలను వైసిపి నాయకులు సమర్థించడం సరికాదని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గంలోని రామాపురం మండలం, రాచపల్లి పంచాయతీలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను అధికారులు చట్టబద్ధంగా తొలగించారని. దీంతో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, అక్రమ నిర్మాణాల తొలగింపును అడ్డుకోవడం బాధాకరమన్నారు. ఐదేళ్లుగా అధికారంలో ఉండి ఏమి చేయకుండా నేడు విద్యార్థులకు ఎంతో అసౌకర్యంగా, రోడ్డుకు అడ్డంగా ఉన్న దుకాణాలను తొలగిస్తుంటే వైసిపి నాయకులు ఆపడం మంచిదికాదన్నారు. చట్ట వ్యతిరేకంగా నిర్మాణాలు చేపట్టే వారిని ప్రోత్సహించడం వైసిపి నాయకులకే చెల్లుతుందన్నారు. అక్రమ నిర్మాణాల వల్ల పలుమార్లు ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రజలు గాయపడ్డారన్నారు. దుకాణాల వెనక ఉన్న పాఠశాలలో దుకాణదారులు చెత్తాచెదారాలతో అసౌకర్యం చేయడం వల్ల విద్యార్థు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులు, గ్రామస్తులు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేయడంతో దుకాణాలను తొలగించామని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసం శ్రీకాంత్‌రెడ్డి తప్పుడు మాటలు, తప్పుడు పనులు చేయించడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసం ఉంటున్న ఇంటిపై విమర్శించడం బాధాకరమన్నారు. ఐదు సంవత్సరాలలో వైసిపి అధికారంలో ఉండి ఏమీ చేయలేక ఇప్పుడు విమర్శలు చేయడం తగదన్నారు. ఎన్‌డిఎ ముఖ్య నాయకులు మంత్రులపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. చంద్ర బాబునాయుడు సారథ్యంలో రాష్ట్రంలో పాలన సజావుగా, రాజ్యాం గబద్ధంగా నడుస్తుందన్నారు. వైసిపి ప్రభు త్వంలో ప్రతి చోట్ల దౌర్జన్యాలు, అఘాత్యాలు జరిగాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఎటువంటి అలజడి లేకుండా ప్రశాంతంగా పాలన సాగిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ పెద్దన్నలాగా ఉంటున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వంపై శ్రీకాంత్‌రెడ్డి విమర్శలు చేయడం తగదన్నారు.

నిందితుడికే వత్తాసు పలుకుతున్న పోలీసులు : సిపిఎం

పోలీసుస్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న బాధితులు, నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

న్యాయం జరపాల్సిన పోలీసులు అన్యాయం వైపే నిలుస్తున్నారని, బాధితులను ఏళ్ల తరబడి పోలీసుస్టేషన్ చుట్టూ తిప్పుకుంటూ నిందితునికే కొమ్ము కాస్తున్నారని సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు అన్నారు. రెండో పోలీసుస్టేషన్‌లోని హెడ్ కానిస్టేబుల్ నిర్వాకంపై బాధితులు గురువారం డిఎస్‌పి కొండయ్యనాయుడుకు ఫిర్యాదు చేశారు. తమకు జరుగుతున్న అన్యాయంపై బాధితులు తీవ్ర మనోవేదనకుగురై సిపిఎం నాయకుల అండ కోరారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులతో కలిసి బాధితులు రెడ్డెప్ప, శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణంలోని ఎంజి నగర్‌లో నివాసముంటున్న అంబేద్కర్ అనే వ్యక్తి తనకు నమ్మకంగా ఉండే వారిని ఎంచుకుని నమ్మిన వారినే నట్టేట ముంచేస్తాడన్నారు. వారి పేరున ఫైనాన్స్‌లో వాహనాలు కొనుగోలు చేసి కంతులు కట్టకుండా ఉంటాడన్నారు. నిజాన్ని నిదానంగా తెలుసుకున్న అమాయక బాధితులు తమకు న్యాయం చేయాలంటూ పోలీసుస్టేషన్ చుట్టూ తిరుగుతుంటే న్యాయం చేయాల్సిన పోలీసులు నిందితునికే కొమ్ముకాస్తూ బాధితులకు అన్యాయం చేస్తురన్నారు. తనకే తెలియకుండా ట్రాక్టర్ కొనుగోలు చేసి తీసుకెళ్లాడని రెడ్డెప్ప వాపోయాడు. తనను నమ్మించి తన పేరు మీద ట్రాక్టర్ కొనుగోలు చేశాడని శ్రీనివాసులు వాపోయాడు. కంతులు కట్టకపోవడంతో ఫైనాన్సు సిబ్బంది తమకు నోటీసులు పంపారని వారు తెలిపారు. బాధితులు పరుగు పరుగున పోలీసుస్టేషన్‌కు వెళ్లి తమ గోడును విన్నవించుకున్నారు. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులు నిందితుడికే కొమ్ముకాస్తూ, అంబేద్కర్ చాలా మంచివాడు, తనకు బాగా తెలుసని, రెండు రోజుల్లో మీకు సమస్య లేకుండా ఫైనాన్స్‌కు ట్రాక్టర్లను అప్పజెప్పడమో, లేక కంతులు చెల్లించడం చేస్తామని హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు వకాల్తా పుచ్చుకుని నిందితుడు అంబేద్కర్‌ను వదిలేశారని పేర్కొన్నారు. డిఎస్‌పి కొండయ్య నాయుడుని సిపిఎం జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, సిఐటియు జిల్లా నాయకులు హరీంద్రనాథ్ శర్మ బాధితులకు న్యాయం చేయాలని కోరారు. స్పందించిన పోలీసులు రెండు రోజుల్లో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. న్యాయం జరగకపోతే బాధితులకు అండగా రోడ్డుపై బైఠాయిస్తామని సిపిఎం నాయకులు హెచ్చరించారు.

చట్టాల పట్ల అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ అధికారులు

చదువుతోపాటు సామాజిక స్పృహ అవసరం

ప్రజాశక్తి-పీలేరు

విద్యార్థులకు చవువుతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉండడం చాలా అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ అన్నపూర్ణ అన్నారు. గురువారం కెవి పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు సామాజిక పరిస్థితులు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాల వల్ల బాలికల మానసిక, శారీరక ఆరోగ్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ట్రాపింగ్ వంటి ప్రభావాల పట్ల అవగాహన కల్పించారు. అలాగే పౌష్టికాహారం, చదువు యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అదేవిధంగా హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 112, 181 ఎలాంటి సమయాల్లో వినియోగించుకోవాలి, ఫోక్సో చట్టం 2012, బాల్య వివాహ చట్టం 2006 గురించి తెలిపారు. చివరిగా ప్రతి విద్యార్థికి వ్యక్తిగత పరిశుభ్రత, దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసిపిఎస్ సోషల్ వర్కర్ లావణ్య, మహిళా పోలీస్ శివకుమారి, రెడ్డమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పెండింగ్ కేసుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత నివ్వాలని డిఎస్‌పి కొండయ్య నాయుడు ఆదేశించారు. గురువారం మదనపల్లె రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌ను ఆయన పర్యవేక్షించారు. రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసులపై ఆరా తీశారు. పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని సిఐ రామచంద్ర, ఎస్ఐ గాయత్రిలను ఆదేశించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ప్రజల శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు ముందుంటారని, న్యాయం కోసం వచ్చే బాధితుల ఫిర్యాదులను తీసుకుని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏదైనా కేసుల్లో వెనుకబడి ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహించాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆదేశించామన్నారు. అందుకు అనుగుణంగా పోలీసులు పనిచేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరాయంగా ప్రజా సంక్షేమం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులందరూ పనిచేస్తున్నారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, నియమించి నియమ నిబంధనలను పాటించి, కలిసి నడవాలని కోరారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి కొండయ్య నాయుడు

'అన్నమాచార్య'లో చేతిరాతపై అవగాహన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : అన్నమాచార్య యూనివర్సిటీలో గురువారం జాతీయ చేతిరాత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేతిరాతపై అవగాహన సదస్సును టచ్ స్టోన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్, గ్రాఫాలజిస్ట్ డాక్టర్ కాశిగారి ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ చేతిరాత ద్వారా వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. చేతిరాత అనేది కేవలం భావ వ్యక్తీకరణకు సాధనం మాత్రమే కాదని, అది మన భావాలు, మనసు స్థితి, వ్యక్తిత్వ లక్షణాలను ప్రతిబింబించే ఒక అద్దమని తెలిపారు. ప్రతి అక్షరం ఒక ముద్ర, ప్రతి పంక్తి ఒక గాథ అని తెలియజేశారు. గ్రాఫాలజీ అనేది చేతిరాతలోని చిహ్నాలు, అక్షరాలు, మరియు శైలులను విశ్లేషించి వ్యక్తిత్వ లక్షణాలను అర్థం చేసుకునే శాస్త్రమని, ప్రతీ అక్షరం మన మనసులోని భావాలకు దర్పణమని వారు పేర్కొన్నారు. కుడి వైపు వంగిన రాత భావోద్వేగపరుడు, మానవత్వం ఎక్కువగా ఉంటుందని, ఎడమ వైపు వంగిన రాత ఆత్మవిశ్వాసం కలిగినవారు కానీ అప్రమత్తత అధికమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ మాట్లాడుతూ ఒత్తిడి ఎక్కువగా ఉన్న రాత పట్టుదల, ఆత్మవిశ్వాసం కలిగి ఉంటుందని, అలాగే కాంతి ఒత్తిడి సహజసిద్ధమైన భావాలు మరియు సున్నితత్వం కలిగి ఉంటుందన్నారు. చేతివ్రాత మానసిక శక్తిని, ఊహాశక్తిని పెంపొందిస్తుందని, రాత మనం ఎలా ఆలోచిస్తున్నామో తెలుపుతుందని, గ్రాఫాలజీ ద్వారా మీరు మీ వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకోవచ్చున్నారు. రోజుకి కనీసం 10 నిమిషాలపాటు మీ ఆలోచనలను రాయాలని, మీ రాతను విశ్లేషించడం ద్వారా మీ బలాబలాలను అర్థం చేసుకోవచ్చని, గ్రాఫాలజీ ద్వారా వ్యక్తిత్వాన్ని మార్చవచ్చని విద్యార్థులకు సూచించారు. వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఇంతటి విలువైన, అమూల్యమైన చేతి రాత గురించి విద్యార్థులు అవగాహన పెంచుకొని ప్రయోజనాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌అండ్ఎస్ విభాగాధిపతి డాక్టర్ బి.బాలనాగేంద్ర ప్రసాద్, టచ్ స్టోన్ కో-ఆర్డినేటర్ పి.విజయ్ కుమార్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పశు సంపద పెంపొందించాలి

- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకులు వెంకటరావు

గడ్డికోత యంత్రాన్ని పరిశీలిస్తున్న వెంకటరావు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పాడి రైతులు గోకులాలను సద్వినియోగం చేసుకొని పశు సంపదను పెంపొందించుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ కె.వెంకటరావు సూచించారు. నట్టల నివారణ పశువైద్య శిబిరాలు కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం మండల పరిధిలోని ములక్కాయలపల్లె గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. అదే గ్రామంలోని పాడి రైతుకు ప్రభుత్వం మంజూరు చేసిన మినీ గోకులం, గడ్డి కత్తిరించే యంత్రాన్ని సందర్శించి రైతుకు తగు సూచనలు చేశారు. గుండ్లూరు, మిట్టమీదపల్లెలో జరిగిన పశు వైద్య శిబిరాలు గురించి వైద్యాధికారులను ఆరా తీశారు. గురువారం 44 దూడలకు, 173 ఆవులు, గేదెలకు, గొర్రెలు, మేకలకు సుమారు 1936 నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారులు ఆయనకు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ పశు సంపదను పెంపొందించేందుకు పశు వైద్యాధికారులు పాడి రైతులతో మమేకమై వారికి అండగా నిలబడి సూచనలు, సలహాలు అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గుణశేఖర్ పిళ్ళై, రాజంపేట డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ వై.విజయ భాస్కర్‌రావు, ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కె.ప్రతాప్, అత్తిరాల పశు వైద్యాధికారి డాక్టర్ కె.భాగ్యవతి, జూనియర్ వెటర్నరీ అధికారి ఎం.వరదయ్య పాల్గొన్నారు.

ఎసిఎ స్టేడియంలో సాధన చేస్తున్న ఆంధ్ర, పంజాబ్ జట్ల క్రీడాకారులు

రేపటి నుంచి క్రికెట్ స్టేట్ మ్యాచ్‌లు

- తొలి మ్యాచ్ ఆంధ్ర, పంజాబ్
- కడపకు చేరుకున్న జట్లు

ప్రజాశక్తి - కడప : ఎసిఎ స్టేడియంలో ఈ నెల 25 నుండి సికె నాయుడు ట్రోఫీ క్రికెట్ స్టేట్ మ్యాచ్‌లు ప్రారంభం కాను న్నాయి. తొలి మ్యాచ్ ఈనెల 25 నుంచి 28 వరకు ఆంధ్ర, పంజాబ్ జట్ల మధ్య నిర్వహిస్తారు. రెండవ మ్యాచ్ ఫిబ్రవరి నెల 1 నుండి 4వ తేదీ వరకు ఆంధ్ర, హిమాచల్ ప్రదేశ్ జట్ల మధ్య జరుగుతుందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.భరత్ రెడ్డి, కార్యదర్శి ఎ.రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఇప్పటికే ఆంధ్ర, పంజాబ్ జట్లు కడపకు చేరుకు న్నాయి. గెలుపు కోసం ఇరు జట్లు ముమ్మరంగా సాధన చేస్తున్నాయి. మ్యాచ్‌లకు అన్ని ఏర్పాట్లను జిల్లా క్రికెట్ అసోసియేషన్ సిద్ధం చేస్తోంది. ఎసిఎ స్టేడియం మ్యాచ్‌లకు ముస్తాబవుతుంది.

ఎఆర్ సిబ్బందికి ఫైరింగ్‌లో శిక్షణ

ప్రజాశక్తి - కడప అర్బన్ : స్పి వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు ఎఆర్ పోలీసులకు గురువారం ఫైరింగ్‌లో శిక్షణ చేయించారు. అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో, ఎఆర్ అదనపు ఎస్‌పి బి. రమణయ్య పర్యవేక్షణలో నగర శివార్లలోని ఫైరింగ్ రేంజ్‌లో ఎఆర్ పోలీసులకు వివిధ రకాల తుపాకులతో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. మొబలైజేషన్‌లో భాగంగా వార్షిక ఫైరింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి వృత్తి నైపుణ్యం పెంచుకుందామని సూచించారు. అదనపు ఎస్‌పి సిబ్బందికి ఫైరింగ్ లో మెళకువలు వివరించారు. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, ఆర్ఐలు వీరేష్, శ్రీశైల రెడ్డి, టైటాస్, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డుతో కరాటే మాస్టర్ సురేష్

సురేష్‌కు ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కారం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కరాటే రంగంలో విశేష సేవలందించిన కరాటే మాస్టర్ డాక్టర్ ఎఆర్.సురేష్‌కు ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ 2025 పురస్కారం లభించింది. భాస్కర్ ఆడిటోరియం (బిఎం బిర్లా సైన్స్ సెంటర్) నాంపల్లి, హైదరాబాద్‌లో మాస్టర్ కేశవ కరాటే అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు-2025ను కరాటే రంగంలో విశిష్ట సేవలందించిన మాస్టర్స్, కరాటేలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి వారి ప్రతిభకు నిదర్శనంగా అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలను అందించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు కరాటే రంగంలో విశిష్ట సేవలందించిన మదనపల్లెకు చెందిన యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఆర్.సురేష్‌కు ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు-2025 అందజేశారు. యూత్ కరాటే క్లబ్ కు చెందిన విద్యార్థులకు ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు- 2025ను షేక్ కాలేషా మస్తాన్, డి.ఎ.హేమంష్, ఎన్.ప్రీతం తేజ్ అవార్డు అందుకున్నారు. ఈ సందరక్భంగా కేశవ్ కరాటే అకాడమీ ప్రెసిడెంట్ కేశవ్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మరోవైపు కరాటేని వ ృత్తిగా ఎంచుకుని జీవనం సాగిస్తూ, తోటి మాస్టర్లు ఇబ్బందులలో ఉంటే వారికి ఆర్థిక సాయం చేయడంలో సురేష్ ముందు వరుసలో ఉంటారన్నారు. కరాటే మెడల్స్ సాధనకు ఏకైక శిక్షకుడు సురేష్ అని హైదరాబాద్ కు చెందిన కేశవ్ కరాటే అకాడమీ ప్రెసిడెంట్ కేశవ్ గౌడ్ ప్రశంసించారు. అవార్డు గ్రహీత యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ మార్సల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని, తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ అవార్డు రావడానికి కారణమైనా కరాటే కుటుంబ సభ్యులకు, కరాటే గురువులుకు, కరాటే విద్యార్థులు వారి తల్లిదండ్రులుకు కృతజ్ఞతలు తెలిపారు. సురేష్‌కు అవార్డు రావడం పట్ల పట్టణంలోని పలువురు ప్రముఖులు, కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ అవార్డు కార్యక్రమానికి శ్రీలంక, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, లండన్, సౌదీ అరేబియా తదితర దేశాలతో పాటు 12 రాష్ట్రాల మాస్టర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

గణతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా నగరపాలక సంస్థ నిర్వహించిన స్పోర్ట్స్ మీటింగ్ మున్సిపల్ కమిషనర్ మనోజ్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. మున్సిపల్ స్టేడియంలో 100 మీటర్లు రన్నింగ్, 400 మీటర్లు రన్నింగ్, 4-400 మీటర్లు రన్నింగ్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మొదటిగా వాలీబాల్ ఆటతో ప్రారంభించారు. 736 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అనంతరం వాలీబాల్ పురుషుల విభాగంలో మొదటి స్థానంలో స్పోర్ట్స్ స్కూల్ నిలువగా, రెండో స్థానంలో విద్యా మందిర్ స్కూల్, మూడో స్థానంలో నారాయణ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. వాలీబాల్ మహిళా విభాగంలో స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ అగాడి స్ట్రీట్ కడప విద్యార్థులు రెండో స్థానం, మున్సిపల్ గవర్నమెంట్ మెయిన్ స్కూల్ మూడవ స్థానం నిలిచారు. 100 మీటర్ల మహిళ విభాగంలో మొదటి స్థానం ఎం.శ్రీలత రెడ్డి గవర్నమెంట్ స్కూల్ విద్యార్థిని 14.4 నిమిషాల్లో పూర్తి చేయగా, వేద వర్షిని స్పోర్ట్స్ స్కూల్ 14.5 సెకండ్లతో రెండవ స్థానాన్ని, జె.కీర్తన అంబేద్కర్ స్కూల్ 16.1 సెకండ్ తో మూడో స్థానాన్ని నిలిచారు. 100 మీటర్ల పురుష విభాగం లో బి.రాముడు స్పోర్ట్స్ స్కూల్ 12.1 సెకండ్ల తో మొదటి స్థానాన్ని కేటాయించారు. జె.తిమోతి గాంధీ నగర్ స్కూల్ 12.5 సెకండ్లతో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఎల్.జస్వంత్ రెడ్డి, కడప స్కూల్ 13.5 సెకండ్ల లో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అనంతరం 400 మీటర్ల రిలే పరుగు పందెంలో విద్యా మందిర్ స్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ స్కూల్ సాలె నాగయ్య విద్యార్థులు రెండో స్థానాన్ని కైవసం చేసుకోగా, మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నాగరాజు పేట విద్యార్థులు మూడో స్థానంలో నిలిచారు. శుక్రవారం కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్టు కమిషనర్ తెలిపారు.

రహదారులపై గుంతలు పూడ్చాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కడప-చెన్నై రహదారిపై ఏర్పడిన గుంతలను పూర్తి ప్రజలు, ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలంటూ గురువారం బోయినపల్లి వద్ద గల అన్నమయ్య 108 అడుగుల విగ్రహం సమీపంలోని జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల వద్ద నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ పూల విజయభాస్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రహదారిపై ఏర్పడిన గుంతల్లో చెట్లు నాటి నిరసన తెలిపారు. అనంతరం రహదారిపై కాసేపు నిలబడి అటు వైపు వెళ్లే ప్రయాణికులకు ఈ మార్గంలో భారీ గుంతలు ఉన్నాయని, వేగంగా వెళ్లి ఆసుపత్రి పాలు కాకుండా నిదానంగా వెళ్లాలని అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ నాలుగు నెలలుగా ఈ మార్గంలో ఏర్పడిన గుంతల్లో వందలాది వాహనాలు ప్రమాదాలకు గురై పదుల సంఖ్యలో వాహన చోదకులు మరణించారని, వందల సంఖ్యలో వాహనాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. వెయ్యి మంది వరకు రోడ్డు ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలై అవిటివాళ్ళు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్గంలో నిత్యం స్థానిక ఎమ్మెల్యేతోపాటు కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు పర్యటిస్తున్నప్పటికీ రహదారికి మరమ్మతులు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో ఉండే మూడు పార్టీలకు చెందిన నాయకులు చొరవ తీసుకొని కడప-చెన్నై జాతీయ రహదారికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి కూడా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించకపోవడం, ప్రశ్నించకపోవడం హాస్యాస్పదంగా ఉందని ఘాటుగా విమర్శించారు. ఒంటిమిట్ట నుంచి రేణిగుంట వరకు నాలుగు నెలల నుంచి ఈ మార్గంలో ఎన్ని ప్రమాదాలు జరిగాయో తెలియాలంటే ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, పుల్లంపేట, ఓబులవారిపల్లె, రైల్వే కోడూరు మండలాలకు సంబంధించిన పోలీసుస్టేషన్లో కేసులు వివరాలు తీసుకుంటే స్పష్టమవుతుందన్నారు. ఈ రహదారిలో ఇంతమంది ప్రాణాలు కోల్పోతున్నా, ఆసుపత్రి పాలవుతున్నా జాతీయ రహదారి నిర్వహణ అధికారులు, స్థానిక నాయకులుతో పాటు ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టడం లేదని, ఇందులో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సంక్రాంతికి ఎక్కడ కూడా నియోజకవర్గ పరిధిలో గుంతలు ఉండకూడదని, ఆ బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదేనని సిఎం చెప్పారనీ, వైసిపి ఎమ్మెల్యే ఉండడం వలన ఆయన బాధ్యత తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజంపేటలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, సమన్వయకర్తలు ఉన్నప్పటికీ రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చేటువంటి కార్యక్రమంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా కూటమి పార్టీల నాయకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజంపేట పట్టణ అధ్యక్షులు షేక్ మహమ్మద్‌ఆదిల్, షేక్ అబ్దుల్లా, నాసిర్, నాగూర్, కడియాల సుధాకర్, రసూల్, మహమ్మద్ అలీ, యాస్మిన్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

గ్రామంలో పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న పంచాయతీ అధికారులు

సుందరీకరణ పనులు చేస్తాం : ఎంపిడిఒ

ప్రజాశక్తివార్తకు స్పందన

ప్రజాశక్తి- పుల్లంపేట

ఓబులవారిపల్లె మండల పరిధిలోని చెంచువారిపల్లెలో పారిశుధ్య పనులు చేపట్టి సుందరీ కరణ చేస్తామని ఎంపిడిఒ మల్‌రెడ్డి తెలిపారు. గురువారం 'అభివృద్ధికి నోచని చెంచువారి పల్లె' అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఎంపిడిఒ చెంచువారిపల్లె బిసి కాలనీ, దళితవాడను సందర్శించి పంచాయతీ అధికారికి పలు సూచనలు చేశారు. గ్రామంలో చెత్తా, చెదారం, మురుగును తొలగించి పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు.. గ్రామాభివృద్ధి పంచాయతీలోని అధికారులదే బాధ్యత అన్నారు. గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్ది ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. గ్రామంలో బ్లీచింగ్, సున్నం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, చెంచువారి పల్లె సచి వాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, ప్రజలు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో మలేరియా అధికారి పరిశీలన

ప్రజాశక్తి-నందలూరు

జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్ నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ల్యాబ్‌ను, మలేరియాకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ల్యాబ్ టెక్నీషియన్, వైద్యులు, సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ శరత్‌కమల్, డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్, సిహెచ్‌ఒ వెంకట నారాయణ, సబ్ యూనిట్ ఆఫీసర్ స్వామిదాస్, జోనల్ ఆఫీస్ ఎంపిహెచ్‌ఒ నిత్యపూజయ్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్పత్రికి రక్త నమూనా ట్యూబులు అందజేత

ప్రజాశక్తి-నందలూరు

ప్రభుత్వ వైద్యశాలకు రక్త కణాల నమూనా పరీక్షలు నిర్వహించే 1200 ట్యూబులను మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ శరత్ కమల్, కార్తీక్ విశ్వనాథ్‌లకు గురువారం అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ దాదాపు ఆరు నెలలకు పైగా రోగులకు ఉపయోగపడతాయని ప్రధానంగా రక్త నమూనా పరీక్షలు, కణాల గుర్తింపునకు ఈ ట్యూబ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. రోగులకు ఉపయోగపడే విధంగా సహాయపడిన సర్పంచ్ జంబు సూర్య నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు మరెన్నో చేపడతామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కానకుర్తి వెంకటయ్య, పెంచలయ్య, శివకుమార్, పవన్‌కుమార్, శివ నరసింహులు, సుబ్బరాయుడు, సిహెచ్‌ఒ వెంకటనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ ఖాదర్‌వలి, ఎంఎల్‌హెచ్‌పి శైలజ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి బహూకరణ

ప్రజాశక్తి-నందలూరు

పోటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న 43 మంది విద్యార్థులకు అనువల్లి పుల్లయ్య కుమారుడు వరప్రసాద్ పరీక్ష సామాగ్రి బహూకరించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదివితే ఉన్నత మార్కులు సాధించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.మాధవిలతతో పాటు ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణరెడ్డి, సుస్మిత, సుదర్శన్, రాజు, షఫీ, లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి నీటి శుద్ధి యంత్రం వితరణ

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని బండపల్లి పంచాయతీలోని శ్రీసాయివెంకటస్వామి కాశిరెడ్డినాయన అనాథ ఆశ్రమానికి లయన్స్‌క్లబ్ రాయచోటి వారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణానికి చెందిన శివశంకర్‌రెడ్డి తన తండ్రి వాసు దేవరెడ్డి వర్ధంతి పురస్కరించుకొని వాటర్ ప్యూరిఫైయర్ అందించారు. లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మహమ్మద్ రాయ చోటి అధ్యక్షుడు శివారెడ్డి మాట్లాడుతూ శివశంకర్‌రెడ్డి తన తండ్రి జ్ఞాపకార్థం వాటర్ ప్యూరిఫైయర్ అనాథ శ్రమా నికి వితరణ చేయడం అభినందనీయన్నారు. అనాథలకు తాగడానికి ప్యూరిఫై వాటర్ అందివ్వడం ఆయన దాన గుణాన్ని తెలియజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ హరీష్ చంద్ర, ఆంజనేయులు , దాత కుటు ంబ సభ్యులు, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి'లో అవినీతి తేల్చేందుకు తనిఖీ

ప్రజాశక్తి-వీరబల్లి



ఉపాధి పనులు తనిఖీ చేస్తున్న అధికారులు

ఉపాధి హామీ పనుల్లో అక్రమాలు అవినీతి నిగ్గు తేల్చేందుకు మండలంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. గతంలో అవినీతికి పాల్పడిన కొందరు ఉద్యోగులకు అపరాధ రుసుం విధించడం జరిగింది. ఈసారి సామాజిక తనిఖీలో వీరబల్లి మండలంలో గత ఏడాదిలో జరిగిన ఉపాధి పనుల గురించి తేల్చనున్నారు. అందుకోసం ఇప్పటికే గ్రామస్థాయి సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు. పనుల్లో నాణ్యత అవినీతి, అక్రమాలు, వేతనాలు చెల్లింపు విషయంపై తనిఖీ జరగనుంది. ఉపాధి హామీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు పంచాయతీరాజ్ శాఖ ద్వారా వేసిన రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులు కూడా పరిశీలిస్తారు. సంబంధిత గుత్తేదారుల ఖాతాలకు చెల్లింపుల తీరుపైన ఆరా తీస్తారు. ప్రజల నుంచి అభ్యంతరాలు సమస్యలు స్వీకరిస్తారు. మండలంలో 12 పంచాయతీలకు తనిఖీదారులు, సహాయక సిబ్బంది, ఒక ఉన్నత స్థాయి సిబ్బందిని నియమించారు. వీరంతా పనుల పరిశీలన నివేదికను జిల్లా శాఖల అధికారులకు అందిస్తారు.

ప్రజల అభ్యంతరాలు స్వీకరిస్తాం

గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనుల తనిఖీ మొదలైంది. అక్రమాలు లేకుంటే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఒక్కో గ్రామంలో మూడు రోజులపాటు సిబ్బంది అధికారులు అందుబాటులో ఉంటారు.

-నాగరాజ్, ఉపాధి పథకం అధికారి, వీరబల్లి

ANDHRA PRADESH MEDICAL SERVICES & INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION : KADAPA

Short Tender Notice No.05/EE/APMSIDC/Div/Kdp/ 2024-25, dt : 23.01.2025

Tender is Invited through "e" procurement platform for the work.

1) Construction of Sub Centre building (balance work) at Ananthasamu dram(V), Pullampeta (M) in Annamayya District (2nd call)

Tender Schedule to be uploaded in www.apeprocurement.gov.in on 25.01.2025 for any other information and clarification, please contact the Executive Engineer, APMSIDC Division office, New RIMS Campus, Kadapa in office working hours. Ph.No. 08562-225632 (8525839240)

EE/APMSIDC/DIV/KDP

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శనీయులు

ప్రజాశక్తి-కలకడ

సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం కోన జడ్‌పిహైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు మోడెం చంగల్‌రాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని బ్రిటిష్ వారికి సింహ స్వప్నం లాగా మారారని అన్నారు. భారత స్వాతంత్రం కోసం నిస్వార్థంగా కృషి చేసినటువంటి ఆయనను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరి, నాగముని నాయక్, రమేష్ కుమార్ రెడ్డి, రెడ్డప్ప, షౌకత్‌అలీ గఫార్ ఖాన్, సైరా భాను, నౌషాద్ బేగం, ఝాన్సీరాణి, కిరణ్ కుమార్, శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట:** ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోష్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని వాకర్స్ ప్రాంగణంలో పరాక్రమ దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా యన్.క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ జైహింద్ నినాద సృష్టికర్త,దేశ స్వాతంత్ర్యం కోసం 11 సార్లు జైలుకెళ్ళి, దేశ, విదేశాల్లో ఉన్న దాదాపు 40 వేల మందితో ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి పోరాటం చేసిన మహనీయుడు సుభాస్ చంద్రబోస్ అని కొనియాడారు. యావత్ భారతావనికి స్ఫూర్తిదాత,వారి జయంతిని నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వచ్ఛందంగా 32 మంది యువకులు రక్తదానం చేసి శభాష్ అనిపించుకున్నారు. హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ తమ వంతు ప్రయత్నంగా రక్తదాతలను ప్రేరేపిస్తూ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తం కోసం ఎవరు ఎదురు చూపులు లేకుండా చేయడానికి రక్తదాన శిబిరాలు నిర్వహించి, మదనపల్లి రక్తనిధి కేంద్రాల్లో రక్తం కొరత లేకుండా తమ సంస్థ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో వాలంటరీ బ్లడ్ బ్యాంక్ బాల చంద్ర నాయుడు, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్, చరణ్, చైతు, పవన్, చింటూ, కార్తీక్, హర్ష, విక్రం, నజీబ్ పాల్గొన్నారు.

కలకడ : సుభాష్ చంద్రబోస్ చిప్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

రాజంపేట : మొక్కలు నాటుతున్న చమర్తి.. రక్తదాన శిబిరంలో జగన్‌మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు గురువారం టిడిపి రాజంపేట పార్ల మెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామ్‌నగర్ నుంచి సత్య నారా యణ వరకు రెండు వేల మొక్కలు నాటి రాజంపేట నియోజ కవర్గాన్ని లోకేష్ బాబు గ్రీన్‌జోన్‌గా మారు స్తామని అన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో 50 వేల మొక్కలు నాటి నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపుతామని తెలిపారు. అనంతరం రాజంపేట పార్లమెంటు కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. భారీ ఎత్తున పాల్గొన్న కార్య కర్తలు, అభిమానుల నడుమ కేకు కోసి లోకేష్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.**రైల్వేకోడూరు :** మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి తనయులు సాయివికాస్‌రెడ్డి, విశాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రాఘవరాజపురం టిడిపి కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు, బాలింతలకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి చైర్మన్ కెకె.చౌదరి,టిడిపి సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్,కట్టా గుండయ్య నాయుడు, వాసుదేవ రెడ్డి, టివి రమణారెడ్డి, రవి కుమార్‌రాజు, కట్టా బాలాజీ, లారీ సుబ్బరాయుడు, వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.**నిమ్మనపల్లె:** మండల కేంద్ర మైన నిమ్మనపల్లెలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ, రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్, టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ రాజన్న, మాజీ ఎంపిపి రెడ్డప్ప రెడ్డి, పారిజాత మల్లికార్జున, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట కల్యాణ్, ప్రదీప్ సింగ్, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు పాపులమ్మ మల్లప్ప, సుబ్రమణ్యం, శ్రీవాణి నవీన్, టిడిపి నాయకులు దేవేంద్ర, శ్రీపతి పాల్గొన్నారు. **రామాపురం :** లోకేష్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రం రామాపురంలో షేక్ అల్లాబకాష్ సన్స్ రైస్ మిల్ వద్ద సరస్వతిపల్లె సర్పంచ్ మునీర్‌బాషా ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు కేక్ కట్ చేసి లోకేష్ పుట్టిన రోజువేడుకలు ఘనంగా నిర్వహిం చుకున్నారు. కార్యక్రమంలో చెన్నూరు అన్నయ్యబాబు, అదిరప్ప నాయుడు, డీలర్ పెంచలయ్య , చెన్నూరు వెంకటసుబ్బయ్య, కేశవులు, సంజీవ, చింటూ హిమం ఖాసీం, జాఫర్‌వలి, డి.వెంకట్, సుబ్బయ్య సుబ్బరాయుడు పాల్గొ న్నారు. **వీరబల్లి :** మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు టిడిపి మండల సీనియర్ నాయకులు శ్రీధర్‌రెడ్డి స్వగృహంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి టిడిపి నాయకులు కార్యకర్తలు పంచి పెట్టుకున్నారు. **కలికిరి:** లోకేష్ పుట్టినరోజు వేడుకలు కలికిరి మండల టిడిపి అధ్యక్షుడు నిజాముద్దీన్ ఆధ్వ ర్యంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **నందలూరు :** మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లెలోని క్రీడా మైదానంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సీనియర్ టిడిపి నాయకులు చామంచి పెంచలయ్య ఆధ్వర్యంలో టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు విందు భోజనాన్ని అందించారు. **రాయచోటి:** నారా లోకేష్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు.రక్తదాన శిబిరంలో డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మెగా రక్తదానంలో 210 మంది రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు. భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. **ములకలచెరువు :** తంబళ్లపల్లి టిడిపి ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన సందర్భంగా మొలకలచెరువులో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం మూడు రోడ్ల కూడలిలో 42 కిలోల కేక్ కోసి నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త మంత్రి గిరిధర్‌రెడ్డి, తంబళ్లపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, నాయకులు జనార్దన్ రెడ్డి, త్యాగరాజు, కె.వి రమణ, సురేష్, మూగి రవిచంద్ర పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** పట్టణంలోని జ్యోతి చౌక్‌లో లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.మాజీ సర్పంచ్ కుడుము శ్రీనివాసులు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నారాయణస్వామి రెడ్డి,టిడిపి పట్టణ కన్వీనర్ బంగారు వెంకటరమణ,మాజీ ఉప సర్పంచ్ షమీవుల్లా, మాజీ ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ కనికంటి ప్రసాద్ పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** మండలంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు యనుముల మధునమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 30 కేజీల భారీ కేక్‌ను నాయకులు, కార్యకర్తల సమక్షంలో కోసి పంచి పెట్టారు. యువగళం పేరుతో పాదయాత్ర చేసి యువతకు ఆదర్శంగానిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎపిఐఐసి చైర్మన్ యర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జయరాములు, షేక్ ఆరిఫ్, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫి నాయక్, కాంట్రాక్టర్ వెంకటరామరాజు, డీలర్ అన్వర్, సిద్ధక వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.

రామాపురం: కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

రైల్వేకోడూరు : లోకేష్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీధర్, సాయివికాస్‌రెడ్డి

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

రామాపురం : గొర్రెలకు నట్టల నివారణ మందు తాపిస్తున్న పశు వైద్యాధికారి

ప్రజాశక్తి-రామాపురం

పాల దిగుబడి బాగా రావాలంటే పాడిపశువులకు మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని ఇవ్వాలని మండల పశువైద్యాధికారి ప్రవీణ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీలో పుత్తకూరుపల్లి, బండపల్లి దళితవాడలో గురువారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 2940 గొర్రెలు, మేకలకు, 52 పశువులకు, 48 దూడ లకు నట్టల నివా రణ మందు తాపించినట్లు తెలిపారు. 32 పశువులకు ప్రథమ చికిత్స అంది మూడు గర్భకోశ సమస్యలు గల పశువులకు, నాలుగు పశువులకు సూలు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాల దిగు బడి బాగా రావాలంటే పోషకాలు గల మేలు రకం పచ్చిగడ్డి పశువులకు ఆహా రంగా అందివాలన్నారు.పశువుల పాకలో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకో వాలన్నారు. పశువులకు చిన్నపాటి సమస్య వచ్చినా పశు వైద్యాధికారులను సంప్రదించి వారి సూచనలు సలహా లను తీసుకొని పాటించాలన్నారు.**కలికిరి:** పశువైద్య శిబిరాలను పాడే రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పశు సహాయ సంచాలకులు డాక్టర్ వెంకట ముని నాయుడు రైతులను కోరారు.మర్రికుంటపల్లి పంచాయతీ రైతు సేవ కేంద్రం పరిధిలోని నడింపల్లి అలకంవారిపల్లిలో పశుఆరోగ్య శిబిరాలు నిర్వహించారు ఈ శిబిరాలను మర్రికుంట పల్లి గ్రామ సర్పంచ్ రెడ్డిరాం ప్రారంభించారు. ప్రతి రైతు సేవ కేంద్రానికి రెండు చోట్ల పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, మిగిలిన గ్రామాలలో నట్టల నివారణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో 1200 గొర్రెలకు, 200 పశువులకు నట్టాల నివారణ మందు రైతులకు సరఫరా చేసినట్లు తెలిపారు.**వీరబల్లి :** మండలంలోని వంగిమళ్ళ పంచాయతీ టెంకాయ చెట్లపల్లి, పొలిమేరపల్లిలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశు వైద్యాధికారి నాగరాజు ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించి తనిఖీ చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో అనారోగ్య పశువులకు చికిత్సలు, నట్టల నివారణ మందులు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందిస్తామని చెప్పారు. వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భధారణ, చూడి తనిఖీలు నిర్వహించి 850 గొర్రెలు, మేకలకు, 62 పశువులకు నట్టల నివారణ మందులు తాపించినటుల తెలిపారు. 16 గర్భ కోశ వ్యాధుల పశువులకు చికిత్స చేయడం జరిగిందన్నారు. పాడి రైతులు పశువుల ఆరోగ్యం పై దృష్టి సారించి దిగుబడి పెంచుకోవాలని సూచించారు. అనంతరం పశువైద్యాధికారి కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ లందరికీ నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి నాగరాజు, విఎల్‌ఒ జయప్రకాశ్, వెటర్నరీ అసిస్టెంట్లు ఆంజనేయులు, గణేష్, రాజేంద్ర, సిద్దమ్మ, బాలకళ్యాణ్, నాగేంద్ర, ప్రియాంక, మౌనిక, సశాంక్ పాల్గొన్నారు.

బ్యాంకులో వెలుగు చూసిన మోసం

- మూడు రోజులుగా కొనసాగుతున్న విచారణ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల కేంద్రంలోని కన్నెమడుగు సింగల్ విండో బ్యాంకులో నాణ్యతలేని బంగారు నగలపై రుణాలు ఇచ్చారని రీ అప్రైజింగ్ ప్రక్రియలో బంగారు నాణ్యత తక్కువగా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేశారు.మదనపల్లె సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ అధికారి శ్యాంప్రకాశ్ రెడ్డి, పర్సన్ ఇంఛార్జి స్వర్ణలత బృందం డిపార్ట్‌మెంట్ తరపున విచారణ నిర్వహిస్తున్నారు. బ్యాంకులో అప్రైజర్‌గా పని చేసిన కృష్ణమూర్తి ఆచారి బంగారు నాణ్యత లేకపోయినా నాణ్యతను గుర్తించకుండా చేతివాటం ఉప యోగించి రుణాలు మంజూరుకు ప్రతిపాదించినట్లు గుర్తించారు. అతడిని అధికారులు విచారించారు. 17 మంది ఖాతాల ద్వారా బంగారు తాకట్టుపై రూ.32 లక్షల వరకు అప్పు ఇచ్చినట్లు తేల్చారు. ఆ ఖాతాదారులను పిలిచి విచారిస్తున్నారు. ఈ విచారణ పూర్తి అయిన తర్వాత బంగారు నాణ్యతను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నలుగురు బంగారు తాకట్టును విడిపిం చుకున్నట్లు తెలిపారు. విచారణ పూర్తి అయిన అనంతరం అన్ని విషయాలు తెలుపుతామని అధికారులు తెలిపారు.

కోళ్ల ఫారం తొలగించాలని విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి-గాలివీడు :

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న విద్యార్థులు

మండలంలోని గోరాన్‌చెరవు పంచాయతీ దాసరివాళ్ళపల్లెలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్‌కు సమీపంలో దాసరి మధు సూదన్‌రెడ్డి అనే వ్యక్తి కోళ్ల ఫారం ఏర్పాటు చేశారు. కోళ్ల ఫారం దుర్గంధం వల్ల అంగన్వాడీ కేంద్రంలోని నాగేంద్ర, కేశవ, మహదేవ్ అనే ముగ్గురు చిన్నా రులు అస్వస్థకు గురై తిరుపతి, కడప ఆసుపత్రులలో చికిత్స పొంది వచ్చారు. అనంతరం వారి తల్లిదండ్రులు ఆ పల్లె ప్రజలు మాజీ ఎంపీటీసీ రెడ్డి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దాస వారి పల్లె నుంచి సచివాలయం వరకు వచ్చి సచివాలయం వద్ద ఆందోళన చేపట్టారు. నినాదాలు చేసి కదిరి- రాయచోటి ప్రధాన రహదారిపై బైఠాయించి కోళ్ల ఫారం తొలగించాలని నినాదాలు చేశారు. సంఘటన స్థలానికి ఎస్ఐ శ్రీ రాములు వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకుని రోడ్డుపై ఉన్న కూర్చొని ఉన్న వారందరిని లేపి సర్ది చెప్పి వచ్చారు.

రోడ్డుపై నిలిపిన వాహనాలకు జరిమానా విధిస్తున్న ఎస్ఐ

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

నిమ్మనపల్లి బస్టాండులో ఇష్టానుసారంగా వాహనాలను నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. గురువారం బస్టాండ్‌లో రోడ్డుపై విచ్చలవిడిగా నిలిపిన ఆటోలకు, ద్విచక్ర వాహనాలకు జరిమానాలను విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బస్టాండ్‌లో ఆటోలను, ద్విచక్ర వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ నిలుపుతున్నారని, తద్వారా ఆర్‌టిసి బస్సులు, ఇతర వాహనాలు రాకపోకలు కొనసాగించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. స్థానిక మద్యం షాపు వద్ద వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తూ ద్విచక్ర వాహనాలు నిలుపుతున్నారని, కొంతమంది రోడ్డుపైనే దుకాణాలను నిర్వహిస్తున్నారని అటువంటి వారికి జరిమానాలను విధిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వనిత విద్యకు 'ఉల్లాస్'

ప్రజాశక్తి-వీరబల్లి

నిరక్షరాస్యులైన మహిళలలో అక్షర వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపిడిఒ నూర్జహాన్ తెలిపారు. గురువారం స్థానిక సభాభవనంలో మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడాతూ కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ఆర్థిక, సామాజిక, డిజిటల్ అక్షరాస్యతపై మహిళలకు తరగతులు నిర్వహిస్తోందని అన్నారు. మొదటి విడతలో మండలంలోని 500 మంది నిరక్షరాస్యులను గుర్తిం చినట్లు చెప్పారు.వాలంటరీ టీచర్లచే ఉత్తమమైన పద్ధతుల ద్వారా బోధన ఉంటుందన్నారు.ప్రతి వాలంటరీ టీచరుకు పది మంది చొప్పున నిరక్షరాస్యులను కేటాయిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎపిఎం ఖాదర్‌వలి, సిసిలు కృష్ణయ్య, నాగేంద్ర, సుధాకర్, గంగాధరం,బ్యాంక్ ప్రతినిధి చంద్ర, సమాఖ్య అధ్యక్షులు లక్ష్మీదేవి, కార్యదర్శి గులాబ్ జాన్, కోశాధికారి లావణ్య, విఒఎ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి-గాలివీడు

విద్యార్థి దశ నంచే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదగాలని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు మొహిద్దిన్ పేర్కొన్నారు. గురువారం ఆరోగ్య సిబ్బంది ద్వారా పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ హెల్త్ స్కీనింగ్ ద్వారా ఎత్తు, బరువు, చాతి, కంటి చూపు పరీక్ష, ఆరోగ్య సమస్యలు, బిపి, వ్యక్తిగత సమస్యల పైన దృష్టి పెట్టి 267 మందికి హెల్త్ స్కీనింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ సాలమ్మ, ఎఎన్ఎం జ్యోతి, ఆశా వర్కర్లు రమణమ్మ, ఇందిరమ్మ, లక్ష్మీదేవి ఉపాధ్యాయులు బుక్కపట్నం సుబ్బరాయుడు, కానాల శివారెడ్డి, మహమ్మద్ గౌస్, భయ్యా రెడ్డి, రవికుమార్, పీడీ గంగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

పందికుంటలో భూ రీసర్వే

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని పందికుంట గ్రామంలో మూడు గ్రూపులుగా భూ రీసర్వే నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ జె.భాగ్యలత పేర్కొన్నారు. గురువారం విఆర్ఒ జయన్న, సర్వేయర్ ఖలీల్, విఆర్ఎ శంకర రైతుల ఆధ్వర్యంలో సమక్షంలో ఈ సర్వే నిర్వహించి వాళ్ళ పొలం చుట్టూ హద్దులను కూడా వారికి ఏర్పాటు చేసే విధంగా చూపి స్తున్నారు. గ్రామంలో3300 ఎకరాల భూమి కలదని తాసిల్దార్ పేర్కొన్నారు.

ముగిసిన మెడికల్ పెన్షన్ల విచారణ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో మూడు రోజులుగా కొనసాగిన మెడికల్ పెన్షన్‌ల పై చేపట్టిన తనిఖీ గురువారంతో ముగిసింది. కడప జిల్లాకు చెందిన వైద్యులు డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ సునీల్ దత్, కోసవారిపల్లి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ మునికుమార్, ఇఒపిఆర్‌డి దిలీప్ కుమార్ బృందం తనిఖీల్లో పాల్గొన్నారు. చివరి రోజు గుండ్లపల్లె, చెట్లవారి పల్లె, గోపిదిన్నె, కొటాల పంచాయతీలలో 31 మంది పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి వారు పొందుతున్న పెన్షన్ వివరాలు వారి ఆరోగ్య పరిస్థితి స్థితిగతులపై పరిశీలించారు. మండలంలో మొత్తం 89 మంది పెన్షన్లపై తనిఖీ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. తనిఖీ నివేదికలను ఉన్నతాధికారులకు పంపు తున్నట్లు తెలిపారు.

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి : డిఇ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

పక్కా గృహనిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని హౌసింగ్ డిఇ వెంకట్ రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. గురువారం మండల కేంద్రం సబ్‌స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన జగనన్న కాలనీలో జరుగుతున్న ఇంటి నిర్మాణపు పనులలో పనులను పరిశీలించారు. ఆ కాలనీలో 90 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయగా 75 ఇండ్ల మంజూరయ్యాయి అన్నారు. అందులో ఇప్పటివరకు 25గృహాలు పూర్తిచేసుకుని నివాసం ఉన్నట్లు తెలిపారు. మరో ఐదు ప్లాస్టింగ్ స్టేజ్‌లోనూ, మరో 10 గోడల స్టేజిలో, 20 పునాదుల నిర్మాణంలో ఉండగా సంబంధిత లబ్ధిదారులతో చర్చించారు. ఇంటి నిర్మాణపు పనులు పూర్తి చేసుకుంటే త్వరగా బిల్లులు వస్తాయన్నారు. ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడే వారికి ప్రభుత్వం వెలుగు పథకం ద్వారా లక్ష రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పిస్తుందన్నారు.డిఇ వెంట ఎఇ సుజాత, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శేషాద్రి ఉన్నారు.

బెల్టు షాపులపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

బెల్ట్‌షాపు నిర్వాహకుడి అరెస్టును చూపుతున్న ఎస్ఐ

మండలంలో నిర్వహిస్తున్న బెల్టు షాపులపై పోలీసులు కొరడా ఝు లిపిస్తున్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లా డుతూ మదనపల్లి డిఎస్‌పి కొండయ్యనాయుడు ఆదేశాల మేరకు మండలంలోని బెల్టు షాపులపై నిఘా ఉంచి దాడులు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎర్రప్పగారిపల్లెకు చెందిన రెడ్డిరాజా మదనపల్లి, నిమ్మనపల్లి, వాల్మీకిపురం తదితర ప్రాంతాలలోని మద్యం షాపుల నుంచి కొద్దికొద్దిగా మద్యాన్ని తీసుకువచ్చి ఎర్రప్పగారిపల్లెలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. స్థానిక పోలీసులతో కలిసి దాడులు నిర్వహించి రెడ్డిరాజాను అదుపులోకి తీసు కున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 43 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో బెల్టు షాపులు, నాటుసారా తయారీపై, కోడి పందేల నిర్వహణపై నిఘా ఉంచామని పేర్కొ న్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లారీ, బైక్ ఢీ : ఉపాధ్యాయుడికి గాయాలు

ప్రజాశకి-పుల్లంపేట

మండల పరిధిలోని రెడ్డిపల్లి కూడలి వద్ద లారీ బైక్‌ను ఢీకొనడంతో ఉపాధ్యాయుడికి గాయాల య్యాయి. పోలీసుల వివరాల మేరకు.. గురువారం సాయంత్రం తిరుపతి నుంచి కడప వైపు వెళ్తున్న లారీ చిన్నం పల్లిలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రంగనాయకులు విధులు ముగించుకొని బైక్ పై వెళుతుండగా రెడ్డిపల్లి వద్ద ఢీ కొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఉపాధ్యాయుడు చిన్నపాటి గాయాలతో ప్రాణాపాయం నుంచి బయట పడ్డారని చెప్పారు. ఎస్ఐ మోహన్ కుమార్ గౌడ్ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.